**2024 లోక్ సభ,రాష్ట్ర శాసనసభ ఎన్నికల ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు వారి పోలింగ్ సిబ్బందికి ముఖ్య సూచనలు**
**12.05.2024 మరియు 13.05.2024 తేది లలో**
**చేయవలసిన అన్ని పనులు , దశల వారిగా వివరములు**
**పోలింగ్ సిబ్బందికి సూచనలు మరియు పాటించవలసిన నియమాలు/నిబంధనలు .**

## డిస్పాచ్ సెంటర్ వద్ద

1. డిస్పాచ్ సెంటర్‌కు ఉదయం 7.00 గంటల లోపు చేరుకోండి.
2. నోటిసు బోర్డ్‌లో మీ పోలింగ్ స్టేషన్ ఎక్కడ ఉందో చెక్ చేసుకోండి.
3. సంబంధిత కౌంటర్ వున్న షామియానా వద్దకు చేరుకొని సెక్టోరల్ ఆఫీసరుకు రిపోర్ట్ చేయండి.
4. అనుబంధం 3 page96/123 ప్రకారం **అన్ని మెటీరియల్స్ & పోలింగ్ సామాగ్రి** ఉన్నవో లేవో చెక్ చేసుకొని ఏర్పాటు చేసుకోండి.
5. అన్ని 56 వస్తువులు ఉండేలా ఏర్పాటు చేసుకోండి .లేనివి అడిగి తీసుకోండి .
6. ముఖ్యంగా ఫారం 17A,17B,17C . ఎలక్టోరల్ రోల్ మార్కెడ్ కాపీలు 5, స్టాట్యుటరీ, నాన్ స్టాట్యుటరీ ఫామ్స్ & కవర్లు ,PO డైరి, PO డిక్లరేషన్, స్ట్రిప్ సీల్స్, పేపర్ సీల్స్, స్పెషల్ ట్యాగ్స్, అడ్రస్ ట్యాగ్స్, మాక్ పోల్ సర్టిఫికేట్ , ఇండెలిబిల్ ఇంకు మొ|| వి తప్పనిసరిగా ఉండాలి, చెక్ చేసుకోండి.
7. మీకు కేటాయించబడిన పోలింగ్ స్టేషన్ యొక్క ఎలక్టోరల్ రోల్ మార్కెడ్ కాపీలు రిటర్నింగ్ అధికారి / అసిస్టెంటు రిటర్నింగ్ అధికారి సంతకంతోనే ఉండాలి. వరుస క్రమం సరి చూసుకోండి.
8. పార్లమెంటుకు, మరియు రాష్ట్ర అసెంబ్లీకి రెండు సెట్ల EVMs (CU,BU, VVPAT) తీసుకోండి.
9. పార్లమెంటు CU, BU, VVPAT మరియు అసెంబ్లీ CU,BU, VVPAT ల అడ్రస్ ట్యాగ్‌లు పరిశీలించి అవి మీ పోలింగ్ స్టేషన్ కి సంబంధించినవి అని ధృవీకరించుకోండి.
10. రెండు కంట్రోల్ యూనిట్లలోను ( CU), క్యాండిడేట్ సెట్ సెక్షన్, సీలు చేసి ఉన్నది అని ధృవీకరించుకోండి.
11. రెండు బ్యాలెట్ యూనిట్లలో థంబ్ వీల్ స్విచ్ సెట్టింగ్స్ పొజిషన్ సరిగా ఉన్నాయా ధృవీకరించుకోండి.
12. రెండు బ్యాలెట్ యూనిట్లలో (BU), అభ్యర్థుల పేర్లు మరియు నెంబరు సరిగాఉన్నాయా మీకు అందచేయబడిన పోస్టర్ తో (పోటి చేయు అభ్యర్థుల జాబితా )ధృవీకరించుకోండి.
13. రెండు కంట్రోల్ యూనిట్లలో (CU) బ్యాటరీస్ చెక్ చేసుకోండి.
14. రెండు VVPAT లలో పేపర్ రోల్ సెక్షన్ సరిగా సీలు చేయబడినదో లేదో చెక్ చేసుకోండి. VVPAT వెనుకవైపు వున్న స్విచ్ ట్రాన్స్పోర్ట్ మోడ్ లో ఉండేటట్లు చూసుకోండి.
15. VVPAT ను మాక్ పోలింగ్ వరకు ఎట్టి పరిస్థితులలో టెస్ట్ చేయరాదు.
16. PO మరియు APO కలిసి ఇతర పోలింగ్ అధికారులు వచ్చారో లేదో చూసుకొని ఏర్పాటు చేసుకోండి. రిపోర్ట్ చేసినవారి పోన్ నంబర్ లు తీసుకోండి .
17. మీకు కేటాయించిన బస్సులో మాత్రమే మీ అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారి మరియు ఇతర పోలింగ్ అధికారులతో ఎక్కండి.

## పోలింగ్ స్టేషన్ వద్ద

# పోలింగ్ కి ముందు రోజు¬¬¬¬¬ 12.05.2024 వ తేది

18. పోలింగ్‌కు ముందు రోజే మీ సిబ్బందితో కలసి పోలింగ్ స్టేషన్ చేరుకొని అక్కడే నిద్రించండి.
19, స్థానికుల ఆతిథ్యం స్వీకరించవద్దు.
20. మీ పోలింగ్ స్టేషన్‌కు 100 మీటర్ల పరిధిలో పూర్తిగా పరిశీలించి, మీ ఆధీనంలోకి తీసుకోండి.
21. పోలింగ్ స్టేషన్‌లో నాయకుల ఫోటోలు, ఎన్నికల గుర్తులు, నినాదాలు ఉంటే వాటిని తొలగించండి.
22. పోలింగ్ స్టేషన్‌లో ఈక్రింద సూచించిన తప్పనిసరిగా ఉండవలసిన 15 సౌకర్యాలు (Assured minimum facilities) ఉండేలా ఏర్పాటు చేసుకోండి.

*a.ఎలక్ట్రిసిటీ , లైట్లు, చార్జింగ్ /వెబ్ కాస్టింగ్ కోసం ప్లగ్ పాయింట్ (సాకెట్లు)*
*b. తాగునీరు సౌకర్యం పోలింగ్ స్టేషన్ బయటవైపు .*
*c. టాయిలెట్స్ – నీటివసతి*
*d. ర్యాంప్*
*e. సైనేజ్ – ఏర్పాటు చేసిన సౌకర్యాలను సూచించే లే అవుట్*
*f. ప్రతి పోలింగ్ స్టేషన్ బయట నీడ కోసం టెంట్ / షామియానా*
*g. హెల్ప్ డెస్క్*
*h. మెడికల్ టీమ్*
*i. అనుకూలతను బట్టి ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద మగ వారికి, ఆడ వారికి, సీనియర్ సిటిజన్స్ మరియు PWD ఓటర్లకు ప్రత్యేక క్యూ ఏర్పాటు*
*j. వయో వృద్ధులు మరియు దివ్యాంగుల (PWD ఓటర్లు) సహాయం కోసం 18 సంవత్సరముల లోపు వాలంటీర్లు నియమించండి. వాలంటీర్లు భోజన వసతి ఏర్పాటు చేయండి.*
*k. దివ్యాంగుల కోసం వీల్ చైర్ (PWD ఓటర్లు)*
*l. దివ్యాంగులకు (PWD ఓటర్లు) రవాణా సౌకర్యం (ఆటో రిక్షా)*
*m. పిల్లల కోసం శిక్షణ పొందిన ఆయాతో క్రష్ సౌకర్యం.*
*n. పోలింగ్ సిబ్బందికి భోజన సదుపాయం (12.05.2024 వ తేదీ రాత్రి మరియు 13.05.2024 వ తేదీన)*
*o. ఓటర్ల అవగాహన కోసం పోలింగ్ స్టేషన్ బయట ఓటింగ్ ప్రక్రియ తెలియచేసే 4 రకాల పోస్టర్లు ఒకటి కన్నా ఎక్కువ పోలింగ్ స్టేషన్స్ ఉన్న చోట, బయట ఓటర్ల సహాయానికై హెల్ప్ డెస్క్, బూత్ లెవల్ ఆఫీసర్, పోలింగ్ స్టేషన్ నెంబర్లతో బోర్డు, ఏర్పాటు చేయండి.*

23. పోలింగ్ స్టేషన్‌లో ప్రవేశించుటకు మరియు బయటకు పోవుటకు సాధ్యమైనంత వరకు వేరువేరు దారులు ఏర్పాటు చేయండి. ఒకేదారి ఉంటే బ్యారికేడింగ్ చేయండి.
24. **ప్రిసైడింగ్ అధికారుల కర దీపిక లో 2.4 page 14/20 సూచించిన లేఅవుట్ ప్రకారం పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేయండి.** PS ముందు వైపు పోటి చేయు అభ్యర్థుల జాబితా, EC కేటాయించిన గుర్తులు , ఆ పోలింగ్ స్టేషన్ పరిధిలోకి వచ్చే Habitations.పోస్టర్ ను అతికించండి. సైనేజ్ బోర్డ్ లు ఏర్పాటు చేయండి.
25. ప్రిసైడింగ్ అధికారి మరియు అసిస్టెంటు ప్రిసైడింగ్అధికారి మరియు ఇతర పోలింగ్ అధికారులకు, ఏజెంట్లకు సరిపడా టేబుల్స్, బెంచీలు, కుర్చీలు ఏర్పాటు చేయండి.
26. పోలింగ్ స్టేషన్‌లో పార్లమెంటుకు, అసెంబ్లీకి వేరు వేరు ఓటింగ్ కంపార్ట్‌మెంటులు ఏర్పాటు చేయండి.
27. ఓటింగ్ కంపార్ట్ మెంట్లు తలుపు/కిటికీలకు దూరంగా, VVPAT మీద నేరుగా వెలుతురు పడకుండా ఉండే విధంగా ఏర్పాటు చేయండి. రహస్య ఓటింగ్ కోసం ఓటింగ్ కంపార్ట్ మెంటు లోపల ఎవరికీ కనపడకుండా జాగ్రత్త వహించండి.web కేమరకు కంపార్ట్ వెలుపల సైనెజ్ కనపడేవిధంగా ఏర్పాటు చేయండి.

28. CU, BU మరియుVVPAT లనుకారీయింగ్ కేసులనుంచి బయటకు తీసి సంబంధిత టేబుల్ మీద పెట్టండి.
29. పార్లమెంటుకు సంబంధించిన BU, VVPAT లను పార్లమెంటు ఓటింగ్ కంపార్ట్మెంటులో మరియు అసెంబ్లీకి సంబంధించిన BU, VVPAT లను అసెంబ్లీ కంపార్ట్ మెంటులో టేబుల్ మీద పెట్టండి.
30. పార్లమెంటుకు సంబంధించిన CU, 4వ పోలింగ్ అధికారి వద్ద, అసెంబ్లీకి సంబంధించిన CU, 5వ పోలింగ్ అధికారి వద్ద టేబుల్ మీద పెట్టండి.
31. ఓటింగ్ కంపార్ట్మెంటులోVVPAT కు మరియు CU కు **<u>3 మీటర్ల దూరం</u>** ఉండేలాగా అమర్చుకోండి.
32. కనెక్టింగ్ వైరు అందరికీ కనిపించే విధముగా మరియు ఎవరికి దారికి అడ్డు లేకుండా ఉండే విధముగా ఏర్పాటు చేయండి.
33. BU-VVPAT-CU కనెక్షన్ కేబుల్ లను స్విచ్ లు ఆఫ్ చేసి సరిచూసుకోండిpage 26/33.
34. **VVPAT పేపర్ రోల్ నాబ్ ని లాక్ పొజిషన్లో ట్రాన్స్పోర్ట్ మోడ్ లోనే పెట్టండి.**
35. CU, BU మరియు VVPAT లను పోలింగ్ కు సౌకర్యంగా ఉండేటట్లు దూరం చెక్ చేసుకోండి. **<u>ఈ దశలో మాక్ పోల్ నిర్వహించవద్దు.</u>** నిర్వహిస్తే బ్యాటరీ బలహీనపడుతుంది.
36. CU ,BU మరియు VVPAT లను పూర్తి రక్షణలో ఉండేవిధంగా బాక్స్ లలో భద్రపరచండి..
37. పోలింగ్ సిబ్బంది అందరు పోలింగ్ స్టేషన్లోనే నిద్రించండి.

# <u>పోలింగ్ రోజు¬¬¬¬¬¬ (13.05.2024)</u>

38. 13.05.2024 వ తేదీ ఉదయం 4 గంటలకే నిద్ర లేవండి.
39. ఉదయం 5.30నిII గంటలకు మాక్ పోల్ ప్రారంభం చేయుటకు సిద్ధంకండి.3.6page40/51.
40. ఉదయం 5.30నిII గంటలకు పోలింగ్ ఏజెంట్లను తనిఖీ చేసి, గుర్తింపు కార్డులను పరిశీలించి, ఎంట్రీ పాస్ ఇచ్చి పోలింగ్స్టేషన్లోకి అనుమతించండి.అధికారులకు ID కార్డులు ఇవ్వండి.
41. ఒక అభ్యర్ధికి ఒక పోలింగ్ ఏజెంటును మాత్రమే అనుమతించండి.annexure2-page 86/111.
42. ఏజెంట్లను సెల్ ఫోన్ లు, ఎలక్ట్రానిక్ గడియారాలు,పార్టీ గుర్తులు, కండువాలు, టోపీలతో అనుమతించకండి.
43. BU కేబుల్ ను VVPAT కు ,VVPAT కేబుల్ ను CU కు కనెక్ట్ చేయండి. కేబుల్ కు వున్న ఎర్రని /నల్లని లాచ్ లు కనెక్షన్ కు వున్న ఎర్రని /నల్లని వైపు వుండే విధంగా కనెక్షన్ ఇవ్వండి ఇన్సర్ట్ చేసే సమయంలో లాచ్ లు ప్రెస్ చేయకుండా వైర్ పట్టుకొని పుష్ చేయండి,డిస్ కనెక్ట్ చేసేటప్పుడు మాత్రం లాచ్ లు ప్రెస్ చేసి బయటకు తీయండి .VVPAT కు వెనుకవైపు వున్న స్విచ్ Anty clock దిశగా తిప్పి వర్కింగ్ మోడ్ లో పెట్టండి ,CU పవర్ బటన్ ను “ON” చేయండి.
43 (a) .ఉదయం 5.30నిII గంటలకు మాక్ పోల్ ప్రారంభించండి. ఎవరూ ఏజెంట్లు రాకపోయినా, ఒక్క ఏజెంట్ మాత్రమే వచ్చినా, 15 నిమిషములు పాటు అనగా 5.45 నిమిషముల వరకు వేచి చూడండి.

44. సరిగ్గా ఉదయం 5.45 నిమిషములకు ఏజెంట్లు వచ్చినా , రాక పోయినా మాక్ పోల్ ప్రారంబించండి,3.3.2page 32/41.
45. **పార్లమెంటు EVM లకు, అసెంబ్లీ EVM లకు వేరువేరుగా మాక్ పోల్ నిర్వహించండి.**
46. **"CU"లో TOTAL బటన్ ప్రెస్ చేయండి .**
47. **డిస్ప్లే పోటి లోని అభ్యర్ధులకు పోలైన ఓట్ల సంఖ్య "0"ని ఏజెంట్లకు చూపించండి.**
48. VVPAT లోని ఖాళీ డ్రాప్ బాక్స్ చూపించండి.
49. ఒక పోలింగ్ అధికారిని, అందరు పోలింగ్ ఏజెంట్లను, ఎన్నికల కంపార్ట్ మెంటులోకి అనుమతించండి.
50. పోలింగ్ ఏజెంట్లను వారికి నచ్చిన అభ్యర్ధులకు ఓటు వేయమనండి.
51. నొటాతో కూడా కలిపి 50 ఓట్లు వేయించండి. ఒకవేళ ఏజెంట్లు లేకపోతే 5.45 AM కు పోలింగ్ సిబ్బందితోనే మాక్ పోల్ నిర్వహించండి.ప్రతి బటన్ కనీసం ఒకసారి నొక్కే విధంగా చూడాలి.
52. **"CU" మీద CLOSE బటన్ ప్రెస్ చేయండి, తరువాత RESULT బటన్ ప్రెస్ చేయండి.**
53. VVPAT డ్రాప్ బాక్స్ లోని పేపర్ స్లిప్పులను బయటకు తీయండి .
54. అభ్యర్ధుల వారిగా పోలైన ఓట్లను (మాక్ పోల్ ఫలితాలను) ఏజెంట్లకు చూపించండి.
55. అభ్యర్ధుల వారిగా" CU"లో పోలైన ఓట్లను, VVPAT పేపర్ స్లిప్పులతో పోల్చి చూపండి.
56. **"CU" నందు CLEAR బటన్ నొక్కండి. ( Step 52 CRC పూర్తి అవుతుంది).**
57. **VVPAT పేపర్ స్లిప్పుల వెనుక "మాక్ పోల్ స్లిప్స్" అని రబ్బరు స్టాంపు వేయండి.**
58. **రబ్బరు స్టాంపు వేసిన మాక్ పోల్ స్లిప్పులను ప్రత్యేక నల్ల కవరులో పెట్టి సీలు చేయండి.**
59. నల్ల కవరు మీద ప్రిసైడింగ్ అధికారి సంతకం చేసి పోలింగ్ ఏజెంట్ల సంతకాలు తీసుకోండి.
60. నల్ల కవరు మీద **"VVPAT మాక్ పోల్ పేపర్ స్లిప్స్"**అని వ్రాసి పోలింగ్ స్టేషన్ సంఖ్య, అసెంబ్లీ నియోజక వర్గము నెంబరు, మరియు పేరు, పోలింగ్ తేది ,సమయం నమోదు చేయండి.
61. నల్ల కవరు లో పెట్టండి.
62. ***నల్లకవరు ను పింక్ పేపర్ సీలు తో సీలు చేయండి.***
63. పింక్ పేపర్ సీలు మీద ప్రిసైడింగ్ అధికారి సంతకం పోలింగ్ ఏజెంట్ల సంతకాలు తీసుకోండి.
64. నల్ల కవరు మీద పోలింగ్ స్టేషన్ నెంబరు, పేరు, అసెంబ్లీ నియోజక వర్గం నెంబరు, పేరు, పోలింగ్ తేదీ వ్రాయండి.
65. **అనుబంధం 5 page 100/129 ప్రకారము "మాక్ పోల్ సర్టిఫికేట్" తయారు చేసి, PO సంతకం చేసి ఏజెంట్ల సంతకాలు తీసుకోండి.**
66. **"CU" ను స్విచ్ ఆఫ్ చేయండి.**
67. **మాక్ పోల్ సమయంలో CU, BU, VVPAT లలో, ఏది పనిచేయక పోతే దానిని మాత్రమే మార్చండి.** రెండవసారి మాక్ పోల్ నిర్వహించండి. **పాత** పని చేయని **CU, BU, VVPAT లను SO** కు తగు రశీదు తో వాపసు ఇవ్వండి.

68. ***రెండవ సారి మాక్ పోల్ నిర్వహించుటకు Step 45 నుంచి Step 66 వరకు ప్రక్రియలు రిపీట్ చేసి మాక్ పోల్ చేయండి.***
69. **"CU" ను గ్రీన్ పేపర్ సీలు తో సీలు చేసి, ప్రిసైడింగ్ అధికారి పూర్తి సంతకం చేసి, ఏజెంట్ల సంతకాలు తీసుకోండి.**
70. **స్పెషల్ ట్యాగ్ మీద కూడా ప్రిసైడింగ్ అధికారి సంతకం చేసి, ఏజెంట్ల సంతకాలు తీసుకోండి.**
71. **"CU" మీద స్పెషల్ ట్యాగ్ వేయండి.**
72. **కవరు మూసివేసి అడ్రస్ ట్యాగ్ వేయండి.**
73. అడ్రస్ ట్యాగ్ మీద పోలింగ్ స్టేషన్ వివరాలు నమోదు చేసి, ప్రిసైడింగ్ అధికారి సంతకం

చేసి, ఏజెంట్ల సంతకాలు తీసుకోండి,

74. గ్రీన్ పేపర్ సీలు మీద ప్రిసైడింగ్ అధికారి సంతకం చేసి, ఏజెంట్ల సంతకాలు తీసుకోండి.
75. **"ఫారం 17 సి" లో** గ్రీన్ పేపర్ **సీలు నెంబరు నమోదు చేయండి.**
76. "CU" రిజల్ట్ సెక్షన్ ను గ్రీన్ పేపర్ సీలుతో నమూనా లో చూపిన విధంగా సీలు చేయండి.

3.4.1 page35/47.

77. VVPAT డ్రాప్ బాక్స్ ను దారంతో అడ్రస్ ట్యాగ్ తో సీలు చేయండి. అడ్రస్ ట్యాగ్ మీద పోలింగ్ స్టేషన్ వివరాలు నమోదు చేయండి.
78. పోలింగ్ ప్రారంభమునకు సన్నద్ధం అవ్వండి.
79. ఓటింగ్ గోప్యతను పాటించవలసిన ప్రాముఖ్యతను (Secrecy of Voting) పోలింగ్ ఏజెంట్లకు తెలియచేసి, అందుకు భిన్నంగా వ్యవసహరిస్తే శిక్షార్హులు అని హెచ్చరించండి.
80. ఎలక్టరల్ రోల్ మార్క్డ్ కాపీలో PB (Postal Ballot), EDC (Election Duty Certificate) తప్ప ఇతర గుర్తులు ఏవి లేవని ఏజెంట్లకు చూపించండి.
81. "అనుబంధం 6 పార్ట్ 1 ప్రిసైడింగ్ అధికారి డిక్లరేషన్" ను గట్టిగా ఏజెంట్లకు చదివి వినిపించండి.అన్ని వివరాలు గట్టిగ చదివి వినిపించండి .page 106/137.
82. డిక్లరేషన్ మీద ప్రిసైడింగ్ అధికారి సంతకం చేసి ఏజెంట్ల సంతకాలు తీసుకోండి.
83. "ఫారం 17ఎ లో (ఓటర్ రిజిష్టరు)" ముందు నుంచే ఎలాంటి ఎంట్రీ లు లేవని ఏజెంట్లకు చూపించండి.POధ్రువికరణ చేసి సంతకం చేయండి.page44/58.
84. "CU" ను స్విచ్ ఆన్ చేయండి."CU లో TOTAL బటన్ ప్రెస్ చేసి, డిస్ ప్లే లో పోటి లోని అభ్యర్థులకు పోలిన ఓట్లు "0" ఏజెంట్లకు చూపించండి.
85. **సరిగ్గా ఉదయ 7.00 గంటలకు పోలింగ్ స్టేషన్ ముందు 3 సార్లు గట్టిగ పోలింగ్ ప్రారంభిస్తున్నామని తెలిపి పోలింగ్ ప్రారంభించండి.**4.2 page42/56.
86. ఏ కారణం చేతనైనా ఉదయ 9.00 గంటల లోపు పోలింగ్ ప్రారంభం కాకపోతే సెక్టార్ ఆఫీసర్ కు తెలియచేయండి ,రీపోల్ చేయాల్సి ఉంటుంది.
87. మొదటి ఓటరును పోలింగ్ స్టేషన్ లోపలికి అనుమతించండి
88. **ఒకటవ పోలింగ్ అధికారి:** ఎలక్టోరల్ రోల్ లో ఓటరు పేరు చెక్ చేసి, ఓటరును గుర్తించి, ఓటరు యొక్క ధృవీకరణ పత్రాన్ని చెక్ చేయండి.(EPIC / ఎన్నికల సంఘం ఆమోదించిన ఇతర ధృవీకరణ పత్రాలు) –1.10page06/09.
89. **రెండవ పోలింగ్ అధికారి:** ఓటరు ఎడమ చేతి చూపుడు వేలుపై, చెరగని సిరా తో గోరు చివరి నుంచి వేలు కింద కణుపు వరకు గీసి 1.10ii page 6/10, ఓటరు రిజిష్టరులో (17A లో) ఓటరు పేరు, ధృవీకరణ పత్రము వివరములు నమోదు చేసి సంతకం తీసుకోండి.
90. ఓటరు EPIC కార్డ్ తీసుకు వస్తే, 17A రిమార్క్ కాలమ్‌లో EP అని నమోదు చేయండి.
91. ఓటరు ఎన్నికల సంఘం ఆమోదించిన ఇతర డాక్యుమెంట్లుతో వస్తే, డాక్యుమెంట్ పేరు, డాక్యుమెంటు నెంబరు యొక్క చివరి 4 అంకెలు ఫారం 17 A లోని రిమార్క్ కాలమ్‌లో నమోదు చేయండి.4.4.4-page48/63.
92. **మూడవ పోలింగ్ అధికారి:** ఓటరుకు, పార్లమెంటుకు ఓటు వేయడానికి తెలుపు రంగు ఓటరు స్లిప్పు, అసెంబ్లీకి ఓటు వేయడానికి పింక్ రంగు ఓటరు స్లిప్పు మొత్తం రెండు ఓటర్ స్లిప్పులు ఇవ్వండి.
93. **నాల్గవ పోలింగ్ అధికారి:** ఓటరు నుండి పార్లమెంటుకు సంబంధించిన తెలుపు రంగు ఓటర్ స్లిప్ తీసుకొని, "CU" ను ఆక్టివేట్ చేసి ఓటరును లోక్ సభ ఓటింగ్ కంపార్ట్ మెంటులోకి పంపండి.
94. ఓటరు ఓటు వేసి VVPAT లో ఓటరు స్లిప్పును చెక్ చేసుకొంటాడు.
95. తరువాత ఓటరు పార్లమెంటు ఓటింగ్ కంపార్ట్‌మెంటునుండి బయటకు వచ్చి **5వ పోలింగ్**

**అధికారి** వద్దకు వెళ్ళి, అతనికి పింక్ కలర్ ఓటరు స్లిప్పు ఇస్తాడు.

96. **5వ పోలింగ్ అధికారి:** ఓటరు దగ్గర పింక్ స్లిప్పు తీసుకొని, "CU" ను ఆక్టివేట్ చేసి ఓటరును అసెంబ్లీ ఎన్నికల కంపార్ట్ మెంటులోకి పంపిస్తాడు.

97. అప్పుడు ఓటరు అసెంబ్లీ కంపార్ట్ మెంటులోకి వెళ్ళి ఓటు వేస్తాడు. ఓటు వేసి VVPAT లో ఓటరు స్లిప్పును చెక్ చేసుకుంటాడు.

98. తరువాత ఓటరు పోలింగ్ స్టేషన్ నుంచి బయటకు వెళ్ళతాడు.

99. **పోలింగ్ స్టేషన్ లోపల ఓటు వేయుటకు 3 నుండి 4 ఓటర్లను మాత్రమే అనుమతించండి.**

100. ప్రతి మగ ఓటరుకు, ఇద్దరు మహిళా ఓటర్లను అనుమతించండి.

101. **సీనియర్ సిటిజన్లకు, దివ్యాంగులకు (PWD voters) ప్రాధాన్యత ఇచ్చి ఓటుకు అనుమతించండి.**

102. తప్పనిసరిగా ఫారం 17A (ఓటర్ రిజిష్టరు) సీరియల్ నెంబరు ప్రకారమే, ఓటర్లు EVM లో అదే వరస క్రమంలో ఓటు వేసే విధముగా చూడండి.

103. *ప్రతి 2 గంటలకు "CU" లో TOTAL బటన్ నొక్కి పోలైన ఓట్లను చెక్ చేసి నమోదు చేయండి.*

104. "CU" లో పోలైన ఓట్ల సంఖ్య, 17A ఓటరు రిజిస్టరులో నమోదైన ఓటర్ల సంఖ్య, రెండు సమానం అని సరి చూసుకోండి.

105. **పోలింగ్ ప్రారభించిన తరువాత CU లేదా BU సరిగా పని చేయనట్లయితే అప్పుడు CU, BU మరియు VVPAT మూడు మార్చండి. PO డిక్లరేషన్ చేయండిపార్ట్2.**
Annexure-6- ప్రిసైడింగ్ఆఫీసర్ డిక్లరేషన్.page 106/137

106. **క్రొత్త CU, BU, VVPAT తో ఫ్రెష్ గా మాక్ పోల్ నిర్వహించండి. పాత** పని చేయని **CU, BU, VVPAT లను బధ్రపరచి రిసెప్షన్ సెంటర్ లో ఇవ్వండి .**
107.ఫలితాన్ని, ప్రతి అభ్యర్థికి పోలైన ఓట్లను, VVPAT కాగితపు స్లిప్పులను లెక్కించి ఏజెంట్లకు చూపించండి.అసలు  పోలింగ్ సమయంలో VVPATపని చేయకపోతే VVPAT మాత్రమే మార్చండి ,మాక్ పోల్ అవసరం లేదు.POరిపోర్ట్ ,డిక్లరేషన్ లో వ్రాయండి .

108. మరలా "మాక్ పోల్ సర్టిఫికేట్" తయారు చేసి, ప్రిసైడింగ్ అధికారి సంతకం చేసి, ఏజెంట్ల సంతకాలు తీసుకోండి. Annexure-5-ప్రిసైడింగ్ఆఫీసర్  రిపోర్ట్ & మాక్ పోల్ సర్టిఫికేట్ page 100/129.

109. మాక్ పోల్ ముగిసిన తరువాత "CU" లో క్లియర్ బటన్ నొక్కి '0" ఓట్లు ఏజెంట్లకు చూపించండి.

110. VVPAT డ్రాప్ బాక్స్ నుండి ఓటర్ స్లిప్స్ బయటకు తీసి నల్లని కవరులో పెట్టండి.

111. CU మరియు VVPAT ని సీలు చేయండి.

112. ఒకవేళ అసలు పోల్ ప్రారంభమైన తరువాత **VVPAT మొరాయిస్తే** VVPAT మాత్రమే మార్చండి., మాక్ పోల్ అవసరం లేదు.

113. ప్రిసైడింగ్ అధికారుల కరదీపికలోని నియమ నిబంధనల ప్రకారమే విధులు నిర్వహించండి .

a) అంధులు మరియు దివ్యాంగులు అయిన ఓటర్లు Annexure-18-blind&infirm ఓటరుసహాయకుల డిక్లరేషన్page 131/164

b) ఛాలెంజ్ ఓటు **Annexure19–ఛాలంజ్ ఓటు రశీదు బుక్ page132/165.**

c) టెండర్డ్ ఓట్స్ **5.6–page58/73.**
d) **ASD** ఓటర్లు **(Absentees, Shifted, Died) Annexure–14–ASD** ఓటర్ల జాబితాలో వున్న వారి డిక్లరేషన్**page127/160.**
e) ఓటరు వయసు **Annexure–16–**అండర్ ఏజ్ ఓటర్ల లిస్టు **page 129/162.**
f) టెస్ట్ ఓట్లు – తాను ఓటు వేసిన అభ్యర్థికి ఓటు పడలేదని ఆరోపించినపుడు **Annexure–17–**రూల్ **49MA** టెస్ట్ ఓటు డిక్లరేషన్**page130/163.**
g) ప్రాక్సీ ఓటింగ్ **(Classified Service Voters –CSV) 5.5 page57/72.**
h) ఓటు వేయుటకు తిరస్కరించిన వారు రూల్ **49 "O"page 5.3—56/70.**
i) ఓటు గోప్యతను పాటించని వారు **(Violation Secrecy of Voting) 5.1–page 55/69.**

## పోలింగ్ ముగింపు

**114.** సరిగ్గా **5.00** గంటలకు పోలింగ్‌ను ముగించండి. ముగింపు సమయానికి క్యూలో ఉన్న ఓటర్లను ఓటింగ్ కు అనుమతించండి. **chapter1.12 (xxxiii)page 10/14.**
**115.** సరిగ్గా **5.00** గంటలకు **పోలింగ్** స్టేషన్ / ప్రహరీ ద్వారం మూసివేసి, క్యూలో ఉన్న వ్యక్తులకు, చివరి నుండి సీరియల్ నెంబరు వేసి , ప్రిసైడింగ్ అధికారి సంతకంతో స్లిప్పులు ఇచ్చి, క్యూలో ఉన్న అందరు వారి ఓటు వేసే దాక పోలింగ్ ప్రక్రియ కొనసాగించండి. ఇంక ఎవరూ ఓటర్స్ లేరని ధృవీకరించుకోండి.
**116.** చివరి ఓటరు, ఓటు వేసిన తరువాత పోలింగ్ ముగిసిందని డిక్లేర్ చేయండి. **"CU"** లో **TOTAL** బటన్ **Press** చేసి మొత్తం పోలైన ఓట్ల సంఖ్య నమోదు చేసుకోండి. **17A** లో రిజిస్టర్ ఐన మొత్తం ఓటర్ల తో సరిపోల్చుకొని చుడండి.
**117.** తరువాత**"CU"** లో **CLOSE** బటన్ ని తప్పనిసరిగా మరచిపోకుండా ప్రెస్ చేయండి.
**118.** ఫారం **17 C** పార్ట్ **1** ఐటం నెంబరు **6**లో మొత్తం పోల్ అయిన ఓట్ల సంఖ్య నమోదు చేయండి.
**119.** పోలింగ్ ముగిసిన తేదీ, సమయము, ప్రిసైడింగ్ అధికారి డైరీలో నమోదు చేయండి.
**120.** **"CU"**ను స్విచ్ ఆఫ్ చేసి **VVPAT** వెనుక నాబ్ ను **transport** మోడ్ లో వుంచి డిస్కనెక్ట్ చేయండి.
**121.** **VVPAT** ని, **BU** ను డిస్కనెక్ట్ చేయండి.
**122.** ఏ కారణం చేతనైన **"BU"** యాక్టివేట్ అవటం వలన **CU** క్లోజ్ కాక పోతే **CU** ను స్విచ్ ఆఫ్ చేసి, **CU &, VVPAT** డిస్‌కనెక్ట్ చేయండి. తరువాత మరలా **CU** ను స్విచ్ ఆన్ చేసి, **CLOSE** బటన్ ప్రెస్ చేయండి. అప్పుడు పోలైన ఓట్ల సంఖ్యను ఫారం **17C** లో నమోదు చేయండి. **CU** ను స్విచ్ ఆఫ్ చేసి, **CU** ను, **VVPAT**ను డిస్ కనెక్ట్ చేయండి. **VVPAT** ని, **BU** ను డిస్ కనెక్ట్ చేయండి. **VVPAT** లోని బ్యాటరిని తొలగించండి ,
**123.** ఫారం **17 A** లో చివరి ఎంట్రీ తరువాత ఒక గీత గీయండి.
**124.** ఫారం **17 A** లోని చివరి ఎంట్రీ యొక్క సీరియల్ నెంబరు ________________అని వ్రాయండి. ఏజెంట్స్ సంతకాలు చేయడానికికూడా అనుమతించండి.
**125.** తరువాత ప్రిసైడింగ్ అధికారి సంతకం చేసి, అందరి ఏజెంట్ల సంతకాలు తీసుకోండి.
**126.** పార్లమెంటుకు ఫారం **17 C**, అసెంబ్లీకి ఫారం **17 C** వేరువేరుగా తయారుచేసి,అన్నీ కాలమ్స్ లో ఎంట్రీలు నమోదు చేయండి.
**127.** పార్లమెంటు అభ్యర్థులకు ఎంతమంది ఏజెంట్లు ఉంటే, అన్నిఫారం **17 C** కార్బన్ కాపీలు, అసెంబ్లీ అభ్యర్థులకు ఎంతమంది ఏజెంట్లు ఉంటే,అన్ని ఫారం **17C** కార్బన్ కాపీలు తయారు చేయండి.

128. తరువాత ప్రిసైడింగ్ అధికారి ఫారం 17 C లో సంతకం చేసి, అందరు ఏజెంట్ల సంతకాలు తీసుకొని, అటెస్ట్ చేసిన ఫారం 17 C కాపీలను అందరు సంబంధిత ఏజెంట్లకు అందచేయండి.

129. అనుబంధం 5, పార్ట్ 3 లో పోలింగ్ ముగింపు **PO డిక్లరేషన్ చేయండి.** ప్రిసైడింగ్ అధికారి సంతకం చేసి, ఏజెంట్ల సంతకం తీసుకోండి.

130. పార్లమెంటు BU, CU, WPAT లను సీలు చేసి, సంబంధిత క్యారీయింగ్ కేసుల్లో, అలాగే అసెంబ్లీ BU, CU, WPAT లను సీలు చేసి, సంబంధిత క్యారీయింగ్ కేసుల్లో పెట్టండి.

131. అన్ని క్యారీయింగ్ కేసులను దారంతో సీలు చేసి, సరైన అడ్రస్ ట్యాగ్ అతికించండి. అడ్రస్ ట్యాగ్‌లో వివరాలు పూర్తి చేయండి.

132. అడ్రస్ ట్యాగ్ ల మీద సంతకం చేసి సీలు వేయండి. అడ్రస్ ట్యాగ్ మీద ఏజెంట్ల సంతకాలు తీసుకోండి,

133. అనుబంధం 5 లో, పార్ట్ 4 లో ప్రిస్రైడింగ్ అధికారి సంతకం చేసి, ఏజెంట్ల సంతకాలు తీసుకోండి. **PO డిక్లరేషన్ చేయండి** డిక్లరేషన్ లో సంతకాలు చేసిన అందరి ఏటెంట్ల పేర్లు నమోదు చేయండి.

135. **<u>ఎన్నికలకు సంబంధించిన పత్రాలను, సంబంధిత ప్యాకెట్లలో సీలు చేయండి</u>**

పైన తెలిపిన సామగ్రి, మీ పోలింగ్ సిబ్బందితో బస్సు ఎక్కండి.
. సెక్టోరల్ అధికారితో రెసెప్షన్ సెంటర్ కు చేరుకోండి.

## రెసెప్షన్ సెంటర్‌లోANNEXURE –22 Form –M21.పేజి135

A) AC& PC (1) సీల్డ్ చేయబడిన EVMలు CU, BUమరియు VVPAT లు సంఖ్యలు సరిపోల్చుకొని అన్ని(2) ఉపయోగించని వి కూడా ఉన్నచో వాటినికూడా అందచేయవలెను.

B)పాకెట్లు:–

(I)మొదట ప్యాకెట్ :– "EVM Papers"

1. (i)సీల్ చేయని అన్నికాలమ్స్ పూర్తిగా నింపిన Form17 C కవర్.Annexure 8.page115.
2. (ii)సీల్ చేయని PO రిపోర్ట్ I(మాక్ పోల్ సర్టిఫికేట్).II & III కవర్.Annexure–5.page100.
3. (iii)సీల్ చేసిన మాక్ పోల్ VVPAT పేపర్ స్లిప్స్ వున్న బ్లాక్ కలర్ కవర్. అసెంబ్లీ& లోక్ సభ కు పైవన్నీ విడివిడిగా. 3.3.5 page33.

(II) రెండవ ప్యాకెట్ :– "Scrutiny Cover"

4. (i)సీల్ చేయని ప్రిసైడింగ్ ఆఫీసర్ యొక్క డైరి కవర్ .annexure–7.page 112.
5. (ii)సీల్ చేసిన రిజిస్టర్ ఆఫ్ ఓటర్స్ కవర్ ( Form 17A).
6. (iii)సీల్ చేసిన విజిట్ షీట్ కవర్ .page 113.
7. (iv)Form 14–A లోని అంధ ,అస్థిర ఓటర్ల జాబితా & సహాయకుల డిక్లరేషన్ కలిగివున్న సీల్ చేయని కవర్. Annexure–18 page 131

(III)మూడవ ప్యాకట్ :– "చట్టబద్ధమైన కవర్"

8. (i) సీల్ చేసిన మార్క్ చేయబడిన ఓటర్ల జాబితా (మార్క్ డ్ కాపీ కవరు), CSVల జాబితా ఏదైనా ఉంటే.
9. (ii) సీల్ చేసిన ఓటరు స్లిప్పులు కలిగివున్న కవర్.వైట్ ,పింక్ .
10. (iii)సీల్ చేసిన Unused టెండర్ బ్యాలట్ పేపర్స్ కలిగిన కవర్
11. (iv)సీల్ చేసిన Used టెండర్ బ్యాలట్ పేపర్స్ కలిగిన కవర్ & Form 17B లో జాబిత.5.6.5 page-58.
12. (v)సీల్ చేసినForm14 లోChallenge Votes లిస్టు,జమిలి ఎన్నికలైతే AC చెందిన పింక్ ఓటరుస్లిప్పులు కూడా ఉంచాలి.5.7.3,page-59.annexure-19page132.list-form14.

(IV)నాల్గవ ప్యాకట్ :- "చట్టబద్ధతలేని కవర్"

13. (i)సీల్ చేయని ఓటర్ల జాబితాలు (Other than Marked Copy of Electoral roll)కవర్
14. (ii)సీల్ చేయని Form 10 లో పూరించిన పోలింగ్ ఏజెంట్ల నియామకపు లెటర్స్ , ఏజెంట్ల నియామకపు ఖాతా లు కలిగివున్న కవర్ .
15. (iii)సీల్ చేయని Form 12B ఎన్నికల విధి ధృవపత్రం/ EDC కవర్.
16. (iv) సీల్ చేయని అన్ని కాలమ్స్ పూర్తిగా నింపిన ప్రిసైడింగ్ ఆఫీసర్ డిక్లరేషన్ (annexure 6) కవర్. page-106.

    a. పోల్ ప్రారంభమునకు ముందు,
    b. పోలింగ్ మధ్యలో(పోలింగ్ యంత్రాన్ని మార్చవలసి వచ్చినపుడు),
    c. పోలింగ్ ముగిసిన తరువాత,
    d.EVM లకు సీల్ వేసినతరువాత.

17. (v)సీల్ చేయని Challenge Votesకు చెందిన రశీదు బుక్ ,నగదు ఉంటే కవర్ ,annexure19,page-132 .
18. (vi) సీల్ చేయని Unused, Damaged పేపర్ సీల్స్& Unused, Damaged స్పెషల్ ట్యాగ్స్ వున్న కవర్.page135.
19. (vii)సీల్ చేయని Unused ఓటర్ స్లిప్స్ వున్న కవర్.
20. (viii) ఓటర్ల నుండి Declaration about Age పత్రాలు మరియు నిరాకరించిన ఓటర్ల జాబితా కవర్.annexures 15&16 page 128,129.
21. (ix)రూల్ 49 Ma (టెస్ట్ ఓట్ ) ఓటరు నుండి Declaration Formకవర్.annexure-17page130.
22. (x)ASD జాబితాలో పేరు వున్న ఓటరు నుండి Declaration Form కవర్.4.3.1-page 45 & annexure -14page 127.
23. (xi) SHO పోలిస్ వారికి ఫిర్యాదు లెటర్ కవర్.annexure-20page133.

(V)ఐదవ ప్యాకట్ :- హ్యాండ్ బుక్ ,ఇతర సూచనలు

24. (i) ప్రిసైడింగ్ ఆఫీసర్ కోసం హ్యాండ్ బుక్.

25. (ii)EVM,VVPAT సూచనలు , ఓటు ఏవిధంగా వేయాలి తెలిపే పోస్టర్లు ,EVM ల

వినియోగం పై బ్రోచర్ లుEVM ట్రబుల్ షూటింగ్,(chapter-03,page26).
26. (iii)సీల్ చేసిన కవరు చెరగని ఇంకు బాటిల్ ,ఇంకు ప్యాడ్ లేకేజి నివారణకు మైనపు వొత్తి. (Vi)ఆరవ ప్యాకట్ :- ఇతర సామగ్రి

27. (i)పోటిలో వున్న అబ్యార్తుల జాబితా Form 7A.
28. (ii)అభ్యర్థుల సంతకం ఫోటో కాపి.
29. (iii)ఉపయోగించని ఇతర Forms.
30. (iv)ప్రీసైడింగ్ ఆఫీసర్ మెటల్ సీల్.
31. (v)arrow mark రబ్బర్ స్టాంప్. చెరగని ఇంకు అమర్చడానికి ఉంచు కప్పు .
(Vii)ఆరవ ప్యాకట్ :- మిగిలిన అన్ని Stationary సామగ్రి

ఓటింగ్ కంపార్ట్ మెంట్లు.TA,DAఅక్వి టెన్స్ Etc.

ప్రీసైడింగ్ ఆఫీసర్ సంతకం స్వీకరించే అధికారి పేరు సంతకం
PS నెం;-

*******************************************

1)Annexure – 1 –ప్రజా ప్రతినిధ్యచట్టం1951.
ముఖ్యాంశాలు,నియామకాలు,విధులు.page-79/103.
2)Annexure – 2-ప్రజా ప్రతినిధ్యచట్టం1961. page-86/111.

3)Annexure-3-పోలింగ్ సామగ్రిజాబితా.page96/123.

4) Annexure-4-mark చేసిన కాపి రోల్ కు చెందిన సర్టిఫికేట్.page 99/128.

5) Annexure-5-ప్రిసైడింగ్ఆఫీసర్ రిపోర్ట్ & మాక్ పోల్ సర్టిఫికేట్ page 100/129.

6) Annexure-6- ప్రిసైడింగ్ఆఫీసర్ డిక్లరేషన్.page 106/137.

7)Annexure-7- ప్రిసైడింగ్ఆఫీసర్ డైరి .page 112/143.

8)Annexure-8- form 17C నమోదు చేయబడిన ఓట్ల ఖాతా .page 115/147.
9)Annexure-9- వివిధ దశలలో PO విధులుpage 118/150.
10) Annexure-10-చెక్ మెమో ఫర్ PO page122/155.

11) Annexure-11-పోలింగ్/రిలీవింగ్ ఏజెంట్స్ కదలికల షీట్ page124/157.

12) Annexure-12- పోలింగ్ ఏజెంట్స్ ENTRY PASS page125/158.

13) Annexure-13-పోలింగ్ ఏజెంట్స్ENTRY PASS ఇచ్చినఖాతాpage126/159.

14) Annexure-14-ASD ఓటర్ల జాబితాలో వున్న వారి డిక్లరేషన్page127/160.

15) Annexure-15-ఓటరు వయసుకు సంబంధించిన డిక్లరేషన్page129/161.

16) Annexure-16-అండర్ ఏజ్ ఓటర్ల లిస్టు page 129/162.

17) Annexure-17-రూల్ 49MA టెస్ట్ ఓటు డిక్లరేషన్page130/163.

18) Annexure-18-blind&infirm ఓటరుసహాయకుల డిక్లరేషన్page 131/164.

19) Annexure19-ఛాలంజ్ ఓటు రశీదు బుక్ page132/165.

20) Annexure-20-SHO పోలీస్ వారికి ఫిర్యాదు లెటర్ page133/166.

21) Annexure-21-EVM తప్పులు,లోపాలు సిద్ధం చేయడంpage 134/168.

22) Annexure-22-Form M21ఎన్నికల మేటిరియల్ వాపసు రశీదు page 135/170.

23) Annexure-23-ఓటింగ్ కంపార్ట్మెంట్ వెబ్ కెమరాకు ఎదురుగాpage137/173.

******************************************

a) అంధులు మరియు దివ్యాంగులు అయిన ఓటర్లు Annexure-18-blind&infirm ఓటరుసహాయకుల డిక్లరేషన్page 131/164

b) ఛాలెంజ్ ఓటు Annexure19-ఛాలంజ్ ఓటు రశీదు బుక్ page132/165.

c) టెండర్ ఓట్స్ form17B..5.6-page58/73.
d) ASD ఓటర్లు (Absentees, Shifted, Died) Annexure-14-ASD ఓటర్ల జాబితాలో వున్న వారి డిక్లరేషన్page127/160.
e) ఓటరు వయసు Annexure-16-అండర్ ఏజ్ ఓటర్ల లిస్టు page 129/162.
f) టెస్ట్ ఓట్లు – తాను ఓటు వేసిన అభ్యర్థికి ఓటు పడలేదని ఆరోపించినపుడు Annexure-17-రూల్ 49MA టెస్ట్ ఓటు డిక్లరేషన్page130/163.
g) ప్రాక్సీ ఓటింగ్ (Classified Service Voters -CSV) 5.5 page57/72.
h) ఓటు వేయుటకు తిరస్కరించిన వారు రూల్ 49 "O"page 5.3—56/70.
i) ఓటు గోప్యతను పాటించని వారు (Violation Secrecy of Voting) 5.1-page 55/69.
j)Chapter-3 EVM Errors 3.1.1-page 27/34.
k)DOs & DON"Ts-9.B.1 page 76/98.

## 49 A to 49 X Page 88-95 to 114-122

49. గుర్తించబడిన పోలింగ్ కేంద్రాలలో బ్యాలట్ ద్వారా ఓటింగ్ నిర్వహణ.
49-A. EVM లను డిజైన్ చేయడం. 49-B.
EVM లను CU,BU,VVPAT సిద్ధం చేయడం.

49-C.పోలింగ్ కేంద్రాల ఏర్పాటు.
49-D.పోలింగ్ కేంద్రంలో ప్రవేశం. 49
-E. EVM లను CU,BU,VVPAT పోలింగ్ కుసిద్ధం చేయడం.
49-F.మార్క్ చేయబడిన ఓటరు జాబితా.
49-G.మహిళా ఓటర్లు కు సదుపాయాలూ.
49-H.ఓటర్ల గుర్తింపు. 49-
I.ఎన్నికల విధుల్లో వున్న ఉద్యోగులకు సదుపాయాలు (form 12/12B).
49-J.ఓటరు గుర్తింపు ఛాలంజ్చేయడం.form 14 లో వ్రాయడం.
49-K.ఒకరి పేరుమీద ఇంకొకరు ఓటు వేయడాన్ని నిరోధించడం . 49-H.ఓటర్ల గుర్తింపునిబంధనలు పాటించడం. 49-
L.EVM ల ద్వారా ఓటు వేయడం. 49-
M.ఓటు గోప్యతను కాపాడటం. 49-
MA.టెస్ట్ వోట్. 49-N.అంధులు అసహాయులు ఓటు నమోదు చేయడం. form 14A లో వ్రాయడం. 49-O.ఓటరు ఓటు వేయకూడదని నిర్ణయంతీసుకోవడం. form 17Aలో వ్రాయాలి. 49-
P.టెండర్ ఓటు . form 17Bలో వ్రాయాలి. 49-
Q.పోలింగ్ సందర్భం లో POకంపార్ట్ మెంట్ లోకి ప్రవేశించడం .VVPAT/BUపాడు

చేయకుండా జాగ్రత్త వహించడం. 49-
R.పోలింగ్ ముగింపు. 49-
S.నమోదైన ఓటర్ల ఖాతా. 49-
T.పోలింగ్ అనంతరం EVM సీల్ చేయడం. 49-
U.ఇతర ప్యాకట్లు సీల్ చేయడం. 49-V.
EVMలను ROకు చేర్చడం. 49-W.పోలింగ్
వాయిదా. 49-X.బూత్ ఆక్రమణ
సమయంలో EVMను ఆపి వేయడం .